DD9 వార్త
తెలుగు దినపత్రిక
గురువారం 02-04-2026

## మల్లంపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి

- ప్రభుత్వం అధిక ప్రాధాన్యత తో జిల్లా అభివృద్ధి.
- త్వరలోనే మల్లంపల్లి మండల పోలీస్ స్టేషన్ ఏర్పాటు
- రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిగ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.
- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

4





# కసాయిల కోరల్లో మూగజీవాలు

## వందల సంఖ్యలో మూగజీవాలు.. రాష్ట్రాలు దాటించేస్తున్న కసాయి వ్యాపారులు

- ఇండ్లలో ఉండాల్సిన గోవులు.. రాత్రి అయితే వాహనాల్లో ఎక్కించి తరలింపులు
- కన్నతల్లి లాంటి కామధేనువును సైతం.. కళ్ళు మూసుకుపోయి కడతేరుస్తున్న వైనం
- కళేబరాలను పీక్కు తింటుంటే రాబందులు.. మూగజీవాల ఊపిరి తీస్తున్నారు నరరూప రాక్షసులు
- కబేలాలపై నిర్మిస్తున్నారు పునాదులు... అక్రమార్కుల అకృత్యాలకు లేకుండా పోయాయి అవధులు
- జంతువు వధ చేస్తున్న జాలి లేని కసాయిలు.. ఆర్జిస్తున్నారు కోట్ల రూపాయలు
- నోట్ల కట్టలు జూపి అరాచకాలు చేస్తుంటే కేడీలు.. మామూళ్ల మత్తులో అధికారులు వదిలేస్తున్నారు వాహనాలు

నాగరికత తెలియని యుగంలో జంతువులను వేటాడి చంపి ఆకలిని తీర్చుకునే అనాగరికులు ఆదిమానవులు.. ప్రస్తుతం నాగరికత ఎంతగానో అభివృద్ధి చెందిన ఈ కాలంలో కేవలం కరెన్సీ నోటు కోసం పెంపుడు జంతువులను సైతం వధిస్తున్నారీ నాగరిక మానవ మేధా(అ)వులు. ఇటీవల కాలంలో చర్ల మండల కేంద్రంగా జరుగుతున్న అకృత్యాలకు, అరాచకాలకు అడ్డే లేకుండా పోయింది. అక్రమ వ్యాపారాలతో ఏజెన్సీ ప్రాంతాన్ని కమిషన్ల ప్రాంతంగా మార్చేస్తున్నారు కొందరు కసాయిలు. ధనం పై ఉన్న అత్యాశతో మానవత్వం మరిచి ప్రవర్తిస్తున్నారు కొంతమంది మానవ మృగాలు. దక్షిణ అయోధ్యగా పిలుచుకునే భద్రాచలం పవిత్ర పుణ్యక్షేత్రం ఉన్న ఈ పవిత్ర ప్రదేశంలో గోవులను దేవతలుగా ఆరాధించే దేశంలో ఇలాంటి అమానవీయ, అసాంఘీక కార్యకలాపాలు నిర్వహిస్తూ హిందువుల మనోభావాలు దెబ్బతీస్తు 'పైసా'చికానందం పొందుతున్నారు కొందరు నరరూప రాక్షసులు.

చర్ల, ఏప్రిల్ 1 (డిడి 9 వార్త)

10

## శాస్త్రిపురంలో హైడ్రా కూల్చివేతలు

- రూ.100 కోట్ల క్రీడామైదానం చుట్టూ ఫెన్సింగ్ హైడ్రా బోర్డు ఏర్పాటు
- కబ్జాలు అడ్డుకుంటే భయభ్రాంతులకు గురిచేసిండ్రు

9



## తెలంగాణ ఆయిల్‌పామ్ రైతుకు ధరహాసం

- రికార్డు స్థాయికి ఆయిల్ ఫామ్ గెలల ధర..
- తుమ్మల గారి కల నెరవేరుతున్న రోజు వస్తుందన్న మాజీ డిసిసిబి డైరెక్టర్ నిర్మల పుల్లారావు..



6

# నాగ ఝూన్సీ ని సత్కరించిన డిఇఓ

**డీ డీ 9 వార్త, ములుగు టౌన్ :**

తేదీ:01042026 బుధవారం రోజున జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ములుగులో విధులు నిర్వహిస్తున్న స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్ నాగ ఝూన్సీ ని తన కార్యాలయంలో ఘనంగా సత్కరించిన ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ సిద్ధార్థ రెడ్డి మరియు ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా మరియు మండల బాధ్యులు. గత ఆదివారం తేదీ 29 032026 రోజున స్టేట్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ వారి ఉగాది పురస్కారాల్లో భాగంగా హన్మకొండ జిల్లా శ్రీ శిరిడీ సాయిబాబా ఆలయ మందిరంలో




జరిగిన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకి నాగ ఝూన్సీ ని ఎంపిక చేసిన సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా డి ఇ ఓ మాట్లాడుతూ గిరిజన, మారుమూల గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ఇంగ్లీష్ సబ్జెక్టులో ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తూ వారి అభ్యున్నతికి పాల్పడుతున్న ఝూన్సీ కి ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతూ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఝూన్సీ మేడం కి పలువురు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్టా జిల్లా అధ్యక్షులు ఎండి ఖలీల్, ఆంగోతు రాజు నాయక్ ,ప్రసన్న కుమార్,ఎస్ పద్మాకర్ రెడ్డి, ఎ సంపత్, జిల్లా విద్యాశాఖ ఎసిజి ఈ వినోద్ కుమార్, డి సి ఈ బి సెక్రటరీ సూర్యనారాయణ ,మండల విద్యాశాఖ అధికారి వజ్జ తిరుపతి, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు , సాంబయ్య, సైకం శ్రీనివాస్ రెడ్డి, ఎఫ్ ఏ ఓ సురేష్ చంద్ర మానస్, జి సి డి ఓ బుర్ర రజిత, జూనియర్ అసిస్టెంట్ ఫెరోజ్ తదితరులు పాల్గొన్నారు.






# నర్సింగాపూర్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

- **విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ**
- **నేటి బాలలే రేపటి పౌరులు**
- **నర్సింగాపూర్ సర్పంచ్ మడి పెల్లి రాజేశ్వరి....**
- **స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు బండి సురేష్**


**డీ డీ 9 వార్త, ములుగు టౌన్ :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం ప్రాథమిక పాఠశాల నర్సింగాపూర్ లో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు మొహమ్మద్ సర్వర్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది విద్యార్థులు ఉపాధ్యాయులుగా పొట్లపల్లి రేణిత కుమ్మరి అక్షిత గుంటి పార్థివ్ ప్రధానోపాధ్యాయులుగా గుంటి శ్రీమాన్ ఎంఈఓ గా కుమ్మరి శ్రీమాన్ డిఈఓ గా మారపల్లి నక్షత్ర వ్యాయమ ఉపాధ్యాయునిగా గాదె సాన్విక్ తదితరులు పాల్గొన్నారు విద్యార్థులకు విద్యాబోధన చేశారు, అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ మడిపల్లి రాజేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులు నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు. చిన్నప్పటినుండి విద్యార్థులకు ఉపాధ్యాయులు క్రమశిక్షణతో విద్యాబోధన చెప్పినట్లయితే వారు జీవితంలో ఉన్నత చదువులు చదువుకొని ఉన్నత స్థాయిలలో ఉద్యోగ ఉపాధిలు పొందుతారనీ అన్నారు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం ఉచిత పుస్తకాలు దుస్తులు తోపాటు వచ్చే జూన్ నుండి ఉదయం పూట విద్యార్థులకు టిఫిన్లు అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గొర్రె ఓదెలు యాదవ్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బండి సురేష్ సుతారి రవి కలాం ఫౌండేషన్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ పెండ్యాల సలేంద్రం పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ ఉపాధ్యాయులు మాదాసు సుమన్ అంగన్వాడి టీచర్ ఎర్రబెల్లి సరోజన నర్సింగాపూర్ ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ సర్వర్ అహ్మద్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# హై లెవెల్ బ్రిడ్జి మరియు నూతన డబల్ రోడ్డు పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే

**డిడి9వార్త / పెద్దపల్లి ఏప్రిల్ 2:**

ఓదెల మండలం రూప్ నారాయణపేట, జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామాల మధ్య మానేరు వాగుపై నిర్మిస్తున్న హై లెవెల్ బ్రిడ్జి పనులను ప్రజా ప్రతినిధులు, సంబంధిత ఇంజనీర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు బుధవారం రోజున పరిశీలించారు. ప్రజల చిరకాల వాంఛ అయిన ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం విజయరమణ రావు సీఎం రేవంత్ రెడ్డి చే రూ.80 కోట్లను మంజూరు చేయించి పనులను చేపట్టడం జరిగింది. నిబంధనల ప్రకారం నాణ్యతతో పనులను చేపట్టాలని, పనులను వేగవంతం చేసి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఇంజనీర్లకు, అధికారులకు సూచించారు. అలాగే, బ్రిడ్జికి అనుబంధంగా చేపట్టిన పొత్కపల్లి గ్రామ శివారులోని సిసి రోడ్డు పనులను కూడా ఎమ్మెల్యే పరిశీలించారు.అనంతరం పోతకపల్లి నుండి కాల్వ శ్రీరాంపూర్ వరకు రూ. 27 కోట్లతో నూతనంగా నిర్మాణం చేపడుతున్న డబల్ రోడ్డు పనులను ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పరిశీలించి రోడ్డు నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.తదుపరి ఓదెల మండలం రూపునారాయణపేట గ్రామంలో శ్రీ. శివ పంచాయతన అభయాంజనేయ దేవాలయ 10వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం రోజున అవాహిత దేవత ఆరాధన, అగ్ని పత్రష్ఠ, అవాహిత దేవత ఈవణం, నిత్య పూర్ణహుతి, మంగళహారతి మంత్రపుష్ప మహోత్సవ కార్యక్రమాన్ని కుటుంబ సమేతంగా నిర్వహించి ఆ ల యం లో ప్రత్యేక పూజల అ నం త రం ఆ ల యం లో కు టుం బ స మే తం గా చం డీ యా గం మరియు హోమం ని ర్వ హిం చి న



ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు దంపతులు.ఈ కార్యక్రమంలో మూల ప్రేమ సాగర్ రెడ్డి, మరియు అధికారులు,వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, పలు గ్రామాల సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# హిమాలయాలపై వైసీపీ జెండా ఎగరవేసిన అభిమాని మురళీ

**బోనకల్,ఏప్రిల్ 01,(డీడీ9 వార్త):**

తన అభిమాన నాయకుడిపై ఉన్న ప్రేమను ఓ వీరాభిమాని వినూత్నంగా చాటాడు.ఏకంగా హిమాలయాలు అధిరోహించి తన అభిమాన నాయకుడి పార్టీ జెండాను ఎగరవేశారు.వివరాల్లోకి వెళితే ఖమ్మం జిల్లా లోని బోనకల్ మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వీరాభిమాని ఘనపారపు మురళీ ముదిరాజ్,హిమాలయ పర్వత శిఖరాన్ని అధిరోహించి,అక్కడ వైసీపీ పార్టీ జెండాను ఎగరవేసి, వైయస్ జగన్ మోహన్ రెడ్డిపై తన అభిమానాన్ని చాటుకున్నారు.హిమాలయాల శిఖరం (అత్యంత ఎత్తైన ప్రదేశం పై వైయస్సార్ కుటుంబంపై ఉన్న అభిమానంతో పాటు,వైయస్ జగన్ నాయకత్వాన్ని స్ఫూర్తిగా



తీసుకుని మార్చి 2026 చివరి వారంలో ఈ సాహసం చేశారు. తాజాగా తాను హిమాలయ పర్వతాలు ఎక్కి జెండా ఎగురవేసిన ఫోటోలను మురళీ డీడీ9 వార్తతో పంచుకున్నారు.ఈ సంధర్భంగా మురళీ మాట్లాడుతూ వైయస్ జగన్ మోహన్ రెడ్డిపై అభిమానంతోనే ఈ పర్వతారోహణను చేశానన్నారు.మురళి చేసిన సాహసానికి పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైతు ఉత్పత్తిదారుల సంస్థలో చేరాలని పిలుపు

**జనగామ ,ఏప్రిల్ 1(డిడి 9వార్త ) బ్యూరో**

నెల్లుట్ల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (PACS) ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థ (FPO) సభ్యత్వ స్వీకరణ, అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నర్సింగ రామకృష్ణ మాట్లాడుతూ, PACS సభ్యత్వం కలిగిన రైతులకే FPOలో చేరే అర్హత ఉంటుందని తెలిపారు.

సభ్యత్వానికి రూ.2000 చెల్లించాల్సి ఉండగా, ప్రభుత్వం నుంచి సమానంగా రూ.2000 ఇక్విటీ గ్రాంట్ జమ అవుతుందని వివరించారు. రైతుల వ్యాపారాభివృద్ధికి సంస్థ ద్వారా ప్రత్యేక సదుపాయాలు, ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందుబాటులో ఉంటాయని





చెప్పారు. అర్హత గల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో PACS సీఈఓ ఎరుకల శ్రీనివాస్ గౌడ్, గ్రామ కార్యదర్శి రొండ్ల శ్రీనివాస్ రెడ్డి, ఉపసర్పంచ్ దామెర కావ్య ప్రభాకర్, PACS డైరెక్టర్ గుర్రం బాలరాజు గౌడ్, పాల్గొన్నారు.

# జన్ విశ్వాస్ బిల్లుకు కడియం కావ్య వ్యతిరేకం

**జనగామ ఏప్రిల్ 1 (డిడి9 వార్త ) బ్యూరో**

జన్ విశ్వాస్ (సవరణ) బిల్లుపై వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య లోక్‌సభలో అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ బిల్లు అమలు వ్యవస్థలను బలహీనపరచి, ప్రజా విశ్వాసంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని తెలిపారు.

చిన్న నేరాలను డీక్రిమినలైజ్ చేయడం, శిక్షలను తగ్గించడం వల్ల ప్రజా ఆరోగ్యం, పర్యావరణం, వినియోగదారుల హక్కులు దెబ్బతినే ప్రమాదం ఉందని హె



చ్చరించారు. బిల్లును పార్లమెంటరీ సంఘానికి పంపించాలని డిమాండ్ చేశారు.



## అశ్వరావుపల్లిలో ఎన్సీడీ వైద్య శిబిరం

**జనగామ ఏప్రిల్ 1(డిడి 9వార్త ) బ్యూరో**

రఘునాథపల్లి మండలం అశ్వరావుపల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా దీర్ఘకాలిక వ్యాధుల (ఎన్సీడీ) గుర్తింపు, చికిత్స కోసం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. డా. స్రవంతి ఆధ్వర్యంలో ఈ శిబిరం సాగింది. శిబిరంలో గ్రామస్తులకు రక్తపోటు, మధుమేహం తదితర వ్యాధులపై పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి తక్షణ చికిత్స అందించారు. తీవ్రమైన సమస్యలు ఉన్నవారిని గుర్తించి, మెరుగైన వైద్యం కోసం ఉన్నత ఆసుపత్రులకు రిఫర్ చేశారు. సర్పంచ్ చైతన్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల సామాజిక ఆరోగ్య అధికారి ధరావత్ రామకిషన్, సూపర్ వేజర్ సృజన రంజని, ఏఎన్ఎం యాదలక్ష్మి, గ్రామ కార్యదర్శి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రత్యేక వైద్యులు డా. దివ్య, డా. స్రవంతి సేవలు అందించారు.



## కృపయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఇమ్మానియేల్ రాజ్

**జనగామ ఏప్రిల్ 1(డిడి 9వార్త ) బ్యూరో**

స్టేషన్ ఘనపూర్ లోని మృతుని కుటుంబానికీ ఎల్లప్పుడూ అండగా ఉంటామని కాంగ్రెస్ యువ నాయకుడు సింగపురం ఇమ్మానియేల్ రాజ్ తెలిపారు. బుధవారం ఇటీవల మరణించిన ఎస్సీ వర్గానికి చెందిన చింత కృపయ్య నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి పార్టీ తరపున అన్ని విధాలుగా సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వద్దూరి మౌనిక, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు సింగపురం నాగయ్య, సీనియర్ నాయకురాలు నారగోని పద్మ, జిల్లా బీసీ సెల్ నాయకుడు తాటికొండ సంపత్ కుమార్ పాల్గొన్నారు.

## ఆర్డబ్ల్యూఎస్ కేజీ పాఠశాలలో ఘనంగా సరస్వతి పూజ....

**అశ్వాపురం ఏప్రిల్ 1 డిడి9 వార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండల కేంద్రం లోని భారజల కర్మాగార గౌతమినగర్ నందు ఆర్డబ్ల్యూఎస్ కేజీ పాఠశాలలో బుధవారం పాఠశాల పునః ప్రారంభాన్ని పురస్కరించుకొని ఘనంగా సరస్వతీ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారజల కర్మాగార విశ్రాంత ఉద్యోగి లక్ష్మీనారాయణ పాల్గొని, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ విద్య సంవత్సరంలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో...



ఆలయ పూజారి పాఠశాల ఉపాధ్యాయిని లు, షేక్. ముంతాజ్, సి. రజనీదేవి, మహమ్మద్ రజియా, ఆయాలు సంధ్యా, ప్రశాంతి, స్వాతి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వేసవి కాలంలో త్రాగు నీటి ఎద్దడి లేకుండా చూడాలి

- **యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి**
- **జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా చూడాలి**
- **రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**
- **జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



**ములుగు టౌన్ డిడి9 వార్త**

ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి త్రాగు సాగు నీటి సరఫరా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై జిల్లా ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని గుత్తికో య ప్రాంతాలలో ప్రత్యేక ప్రణాళికల చేతి పంపు, ట్రాక్టర్ ట్యాంక్ ద్వారా త్రాగునీరు సరఫరా చేయాలని పేర్కొన్నారు ప్రతి గ్రామపంచాయతీ లో చలివేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని స్పష్టం చేశారు యుద్ధ ప్రతిపాదికన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి అయ్యేలా అధికారులు చూడాలని లబ్ధిదారులతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకొని నిర్మాణాలలో వేగం పెంచేలా చూడాలని మంజూరు అయిన ఇండ్ల లబ్ధిదారులు ఇప్పటివరకు గ్రౌండింగ్ చేయకపోతే దానికి గల కారణాలు సేకరించి లబ్ధిదారులు మహిళ సంఘం లో ఉంటే వారికి వెంటనే లక్ష రూపాయల రుణం అదే విధంగా చూడాలని అన్నారు జిల్లాలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని ఉద్దేశంతో మొట్టమొదటిసారిగా 200 కోట్ల రూపాయల నిధులతో గోదావరి జలాలను జిల్లాకు మళ్లించడం జరుగుతుందని స్పష్టం చేశారు అధికారులు అప్రమత్తంగా ఉంటూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని గ్రామ పంచాయితీలకు మంజూరు చేసిన నిధులను నియమ నిబంధనల ప్రకారం మాత్రమే ఉపయోగించుకోవాలని ఎట్టి పరిస్థితుల్లో ప్రజాధనాన్ని వృధా కాకుండా చూసుకోవాలని సూచించారు. చిన్న అభివృద్ధి పనుల ద్వారా ప్రజలకు పెద్ద మొత్తంలో ప్రయోజనాలు చేకూరుతాయని జిల్లా అభివృద్ధి కోసం మెరుగైన ప్రణాళికలను సిద్ధం చేయాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు గ్రంధాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి ఆర్డీవో వెంకటేష్ ఆర్ డబ్ల్యూ ఎస్ సి ఈ సురేష్ ఈ మాణిక్య రావు ఇర్రిగేషన్ ఈ ఈ నారాయణ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# మల్లంపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలి

- **ప్రభుత్వం అధిక ప్రాధాన్యత తో జిల్లా అభివృద్ధి.**
- **త్వరలోనే మల్లంపల్లి మండల పోలీస్ స్టేషన్ ఏర్పాటు**
- **రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిగ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.**
- **ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ములుగు టౌన్ డిడి9 వార్త**

ములుగు జిల్లా మల్లంపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం ఉపాధి హామీ పథకం పది లక్షల రూపాయల నిధులతో గ్రామైక్య సంఘం భవన నిర్మాణానికి, సి ఆర్ ఆర్ 72.50 లక్షల రూపాల నిధులతో అంతర్గత సిసి రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు అనంతరం పంచాయ తీ రాజ్ ఇంజనీరింగ్ విభాగం ఉపాధి హామీ పథకం 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన శ్రీనగర్ గ్రామ పంచా యతీ కార్యాలయాన్ని మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ శ్రీనగర్ సర్పంచ్ మల్లేష్ యాదవ్ లతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లా అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని మల్లంపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం అని మంత్రి సీతక్క అన్నారు ముఖ్యమంత్రి పాదయాత్ర లో ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ఏర్పడగానే మల్లంపల్లిని ప్రత్యేక మండలంగా ప్రకటించి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా మని హర్షం వ్యక్తం చేశారు నూతన మల్లంపల్లి మండల కేంద్రం లో మండల సమైక్య భవనాలు రెండు నిర్మిస్తున్నామని పరిపాలన సౌలభ్యం కోసం ఎంపీడీఓ, ఎంఆర్ఓ ఆఫీసులను ఒకే చోట మండల సముదాయ భవనం నిర్మించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు గ్రామంలోని అంగడి స్థలాన్ని మాస్టర్ ప్లాన్ తో ప్రజల అవసరాల కోసం అభివృద్ధి చేస్తామని, త్వరలోనే పోలీస్ స్టేషన్ మరియు అవసరమైన సిబ్బందిని కూడా కేటాయిస్తామని హామీ ఇచ్చారు అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్లు అందించేలా గ్రామసభల ద్వారా దరఖాస్తులను తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మహిళా సంఘంలోని సభ్యురాలు ప్రమాదవశాత్తు చనిపోతే రూ.10 లక్షలు సహజ మరణానికి రూ. 5 లక్షలు రూపాయలు అందించే విధంగా 'ఇందిరమ్మ జీవిత బీమా' పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.



'అక్షరమాల' కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో 7 లక్షల మంది మహిళలు చదువుకోవడం గర్వకారణమని, ములుగు జిల్లా నుంచి పరీక్ష రాసిన మహిళలను అభినందించారు. ఈ నెల 14న ఫలితాలు రాగానే ఉత్తీర్ణులైన వారిని సత్కరించి బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా 18 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులను చేపట్టినట్లు వివరించారు. సిఆర్ఆర్, ఎంఆర్ నిధులతో జిల్లాలో 60 నుండి 70 శాతం మేర రోడ్ల పనులు పూర్తయ్యాయని, జిల్లాలో 40 వీఓ భవనాలు, కొత్తగా మంజూరు అయినా గ్రామపంచాయతీ కార్యాలయాలు, అంగన్వాడీ భవనాల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ త్వరలోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలో నీటి వనరుల వినియోగం కోసం వాగులపై చెక్ డాం నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేసామని తెలిపారు ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, డి ఆర్ డి ఓ, శ్రీనివాస్, పంచాయతీ రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, అడిషనల్ డి ఆర్ డి ఓ శ్రీనివాస్, ఆర్డబ్ల్యూఎస్ డి ఈ సునీత, మండల ప్రత్యేక అధికారి కృపాకర్, సర్పంచ్ శ్యామ్ రావు, యం పి ఓ, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# పేదల పెన్నిధి హరీష్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించిన అభిమానులు

**డిడి9వార్త /రామగుండం ఏప్రిల్ 2:**

ఖనిలో పేదల పెన్నిధి హరీష్ రెడ్డి జన్మదిన వేడుకలుఆపదలో ఆదుకునే మహోన్నత వ్యక్తి హరీష్ అన్న జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన అభిమానులు,బి ఆర్ ఎస్,పార్టీరాష్ట్రనాయకులు, విహెచ్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వ్యాల్ల హరీష్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం రాత్రి రామగుండం నియోజకవర్గంలోని గోదావరిఖనిలో గాంధీ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు.గోదావరి ఖని చౌరస్తాలో వ్యాల్ల హరీష్ రెడ్డికి ఘనంగా స్వాగతం పలుకుతూ టపాసులు పేల్చి సంబరాలు చేశారు. అనంతరం గంగానగర్లోని స్వాగత్ గార్డెన్ లో హరీష్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. . ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ.. అనునిత్యం పేదలకు అండగా విద్యార్థిని విద్యార్థులకు



ఉన్నత చదువులు చదివించడంలో ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తానని, రామగుండం నియోజకవర్గంలో బి.ఆర్.ఎస్ జెండా ఎగరవేయడమే ఏకైక ఎజెండాగా రాష్ట్రవ్యాప్తంగా కేసిఆర్ అడుగుజాడల్లో కేటిఆర్ ఆదేశాలతో ప్రతి బి ఆర్ ఎస్ కార్యకర్తకు అండగా నిలుస్తానని, ఎక్కడైనా పేద ప్రజలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోనని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు పరిచేంతవరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఏర్పడే వరకు కాంగ్రెస్ ను మెడలు వంచి నిలదీస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అడ్డగోలు అక్రమాలు, ప్రజలను భయబ్రాంతులకు గురిచేస్తున్న అక్రమ కూల్చివేతలను నిలదీస్తున్న యంగ్ టైగర్ హరీష్ రెడ్డి నాయకత్వాన్ని రామగుండం ప్రజలు కోరుకుంటున్నారని రాబోయే రోజుల్లో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొని పేదలను ఆదుకోవాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు జాహిద్ పాష తస్నిం బాను, స్టాలిన్ గౌడ్ పోలాడి శ్రీనివాసరావు, బూరుగు వంశీకృష్ణ, నడిపెల్లి సాయి, అయిత శివకుమార్, భక్కి కిషన్, స్టాలిన్, బొబ్బిలి సతీష్, ఎంపీటీసీ మధుకర్ రెడ్డి, తక్కలపల్లి సర్పంచ్ శ్రీనివాస్, పెద్దంపేట ఉపసర్పంచ్ స్రవంతి శ్రీనివాస్ రెడ్డి, కుక్కల గూడూరు మాజీ సర్పంచ్ చందర్, కడార్ల శ్రీధర్, బండరాజు, అల్లి గణేష్, రంగు దుర్గాప్రసాద్, బోట్ల పోషం, చొప్పరి శ్రీనివాస్, మహిళా ఉద్యమకారులు అనుముల కళావతి, పర్ష స్వాతి, శ్రీధర్, రాము, సార్ల ఉదయ్, ఎర్రవెల్లి శ్రీనివాసరావు, కంకల దేవేందర్, బొడ్డుపల్లి రాజు, ప్రేమ్, అక్బర్, షరీఫ్, కొండా సురేష్, రవి, సిగిరి రాము అధిక సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వ్యాల్ల హరీష్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

# మండల అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో ఘనంగా అయ్యప్ప జన్మదినం

- **మహా అన్నదాన కార్యక్రమం.**
- **పెద్ద సంఖ్యలో పాల్గొన్న అయ్యప్ప భక్తులు, ప్రజలు.**

**అశ్వాపురం ఏప్రిల్ 1 డిడి9 వార్త**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వాపురంమండల కేంద్రంలో ఎస్బిఐ బ్యాంకు ఎదురుగా మండల అయ్యప్ప భక్త బృందం ఆధ్వర్యంలో అయ్యప్ప జన్మదిన వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా జరిగాయి. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వామి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో అయ్యప్ప భక్తులు, ప్రజలు హాజరై స్వామి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ.... సేవాభావంతో ఇలాంటి కార్యక్రమాలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని తెలిపారు. భక్తులందరూ క్రమశిక్షణతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో.... అయ్యప్ప భక్తులు ప్రముఖులు దోసపాటి పిక్కేస్వరరావు,వేములపల్లి రమేష్, చింతిర్యాల దక్షిణ కాశి శనీశ్వర ఆలయ ధర్మకర్త కాజా. శ్రీనివాసరావు నిరంతరం అయ్యప్ప స్వామి మాల ధరించే గురు స్వాములు చింటూ,ఏడుకొండలు, రమణయ్య,గాజుల రాము, నల్లపాడు సత్తి, తుపాకుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# ఉత్పత్తి తగ్గినప్పటికీ రికార్డు డిస్పాచ్!!

- **కార్మిక క్షేమమే సింగరేణి లక్ష్యం**
- **త్వరలో అత్యాధునిక 'క్యాత్ లాబ్'**
- **స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా ఏడాదికి వెయ్యి మందికి ఉపాధి**
- **వేసవి దృష్ట్యా నీటిని వృథా చేయవద్దు**
- **సి.ఎస్.ఆర్. నిధులతో ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి**
- **ఆర్జీ 1 జి.ఎం. లలిత్ కుమార్**



**డీడీ9 వార్త/ రామగుండం ఏప్రిల్ 2 :**

సింగరేణి రామగుండం రీజియన్ 1 జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ, సంస్థ పురోగతి, కార్మికుల సంక్షేమంపై కీలక అంశాలను వెల్లడించారు. ఈ ఏడాది బొగ్గు ఉత్పత్తి లక్ష్యం కంటే కొంత తక్కువగా నమోదైనప్పటికీ, వినియోగదారుల అవసరాలను గుర్తించి రికార్డు స్థాయిలో డిస్పాచ్ (రవాణా)ను అధికం చేశామని ఆయన స్పష్టం చేశారు. కార్మిక లోకానికి మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించడమే ధ్యేయంగా సి.ఎస్.ఆర్. నిధులను సమర్థవంతంగా వినియోగిస్తున్నామని, దీని ద్వారా మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో, కార్మిక వాడల్లో, కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు అత్యున్నత ప్రాధాన్యతనిస్తూ, గుండె సంబంధిత వ్యాధుల చికిత్స కోసం సింగరేణి ఆసుపత్రిలో అతి త్వరలోనే అత్యాధునిక 'క్యాత్ లాబ్' సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన ప్రకటించారు. నిరుద్యోగ యువతకు అండగా నిలిచేందుకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ద్వారా శిక్షణ కార్యక్రమాలను విస్తృతం చేశామని, దీని ద్వారా ప్రతి ఏటా వెయ్యి మందికి పైగా యువతకు వివిధ రంగాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. ప్రస్తుత వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి ఎద్దడి తలెత్తకుండా గనుల్లో, కాలనీల్లో నీటిని అత్యంత పొదుపుగా వాడుకోవాలని, వృథాను అరికట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సింగరేణి సంస్థ కేవలం లాభాల కోసమే కాకుండా, సామాజిక బాధ్యతతో కార్మికుల, స్థానికుల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తోందని, రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని జి.ఎం లలిత్ కుమార్ ఈ సమావేశంలో వివరించారు. ఈ మీడియా సమావేశంలో కె. చంద్రశేఖర్ - ఎస్.ఓ టు జి.ఎం,

ఆంజనేయులు - ఏ.జి.ఎం,
రామ్ మోహన్ రావు - ఏ.జి.ఎం,
చిలుక శ్రీనివాస్ - ఏజెంట్, జిడికె 11 ఇంక్లైన్,
ఎం. రవీందర్ రెడ్డి - పి.ఎం,
వర ప్రసాద్ - డి.జి.ఎం సివిల్,
కుమార స్వామి - డి.జి.ఎం ఎస్టేట్,
గీతేందర్ సింగ్ - డి.జి.ఎం,
మోహన్ రావు - ఎఫ్. మేనేజర్,
ధన లక్ష్మి బాయి - డి.జి.ఎం,
వేణు - ఎన్విరాన్మెంట్ ఆఫీసర్,
డి. శ్రవణ్ కుమార్ - సీనియర్ పి.ఓ.,
జి. హనుమంత్ రావు - సీనియర్ పి.ఓ. తదితరులు పాల్గొన్నారు.

# నేడు అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామసభలు

- **ఇంచార్జ్ ఎంపీడీవో మమత**



**గోవిందరావుపేట, మార్చి 31 ( డి డి 9 వార్త ):**

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో (నేడు)ఏప్రిల్ 2న గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఇంచార్జ్ ఎంపీడీవో మమత తెలిపారు. మమత మాట్లాడుతూ "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక - 99 డేస్ యాక్షన్ ప్లాన్" అమలులో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ సమావేశాలు జరగనున్నాయి. గ్రామ స్థాయిలో అభివృద్ధి పనులపై సమగ్ర చర్చలు జరిపి, కార్యాచరణ ప్రణాళికలను రూపొందించడం ఈ గ్రామ సభల ముఖ్య ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు. అన్ని శాఖల సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి స్పష్టమైన దిశానిర్దేశం చేయనున్నట్లు వివరించారు. ఈ మేరకు గ్రామాల వారీగా సమయ పట్టికను విడుదల చేశారు. బలాజీనగర్, బుస్సాపూర్ గ్రామాల్లో ఉదయం 7:30 గంటలకు గ్రామ సభలు ప్రారంభమవుతాయి. గాంధీనగర్, కార్లపల్లి, కోట గడ్డ గ్రామాల్లో ఉదయం 8:30 గంటలకు సమావేశాలు నిర్వహించనున్నారు. చల్వాయి, గోవిందరావుపేట, లక్నవరం, లక్ష్మీపూర్, పస్రా గ్రామాల్లో ఉదయం 9:00 గంటలకు గ్రామ సభలు జరుగుతాయి. మచ్చాపూర్, మోత్లగూడెం, ముత్తాపూర్, పాపాయపల్లి గ్రామాల్లో ఉదయం 9:30 గంటలకు సమావేశాలు నిర్వహించనున్నారు. రాఘవపట్నం, రామనగర్, రంగాపూర్ గ్రామాల్లో ఉదయం 10:30 గంటలకు, సోమలగడ్డ గ్రామంలో ఉదయం 11:00 గంటలకు గ్రామ సభలు జరుగనున్నాయి. మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని గ్రామాల వారీగా కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసి, 99 రోజుల ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఎంపీడీవో మమత తెలిపారు. గ్రామ సభలను తప్పనిసరిగా నిర్వహించాలని స్పష్టం చేశారు.



# వార్డు బాటలో సమస్యల వేట!!

- **అక్కడిక్కడే పరిష్కారం**
- **చెత్త వేస్తే జరిమానా.. కాలువలు ఆక్రమిస్తే కఠిన చర్యలు**
- **క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణ**
- **నగరాభివృద్ధిలో ప్రజల పాత్రే కీలకం**
- **మేయర్ మహంకాళి స్వామి**

**డీడీ9 వార్త/ రామగుండం ఏప్రిల్ 01:**

రామగుండం మేయర్ మహంకాళి స్వామి బుధవారం నగర పాలక సంస్థ 3వ డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్, వినాయక నగర్ తదితర ప్రాంతాల్లో 'వార్డు బాట' నిర్వహించి, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సౌకర్యాల కల్పన తమ బాధ్యతని, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో సహకరించాల్సిన బాధ్యత ప్రజలదని పేర్కొంటూ, ఎవరైనా కాలువల్లో చెత్త వేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో భాగంగా డ్రైనేజీ పూడికతీత పనులను దగ్గరుండి పర్యవేక్షించడమే కాకుండా, ఫిర్యాదు అందిన వెంటనే సుమారు 10 వీధి దీపాలను పునరుద్ధరించారు. నీటి సరఫరా సమస్యలపై స్పందిస్తూ పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ పనుల్లో వేగం పెంచాలని, వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేయాలని ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించారు. హోటల్ నిర్వాహకులు కాలువల్లో చెత్త వేస్తున్నట్లు గుర్తించిన మేయర్, వారికి తక్షణమే జరిమానాలు విధించాలని ఆదేశాలు జారీ చేశారు.



## ఎండాకాలంలో నీటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

- **అభ్యుదయ కాలనీలో బోరు మోటార్ మరమ్మత్తులు పూర్తి**
- **సర్పంచ్ భూక్య సుమలత**

**గోవిందరావుపేట, ఏప్రిల్ 1 (డి డి 9 వార్త):**
ఎండాకాలంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడడమే లక్ష్యంగా పసర గ్రామపంచాయతీ ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో పసర గ్రామపంచాయతీ పరిధిలోని అభ్యుదయ కాలనీలో రిపేర్‌లో ఉన్న బోరు మోటార్‌ను సకాలంలో మరమ్మత్తులు చేపట్టి మళ్లీ వినియోగానికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య సుమలత, 12వ వార్డు నెంబర్ జిమ్మ జ్యోతి పాల్గొని పనులను పరిశీలించారు. కాలనీలోని ప్రజలకు నిరంతరంగా తాగునీరు అందించేందుకు గ్రామపంచాయతీ కట్టుబడి ఉందని వారు తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇటువంటి సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ చర్యతో స్థానిక ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



## సౌర విద్యుత్ వైపు అడుగులు...

- **వెంకటాపురంలో ప్రచార రథంతో సౌరవిద్యుత్ పై అవగాహన..**

**ఏప్రిల్ 01 డిడి9 వార్త వెంకటాపురం.**
వెంకటాపురం మండలం గ్రామ ప్రజలకు సౌర విద్యుత్ వినియోగంపై అవగాహన కల్పించడం లక్ష్యంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించబడింది. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ ఏడిఈ బి. ఉమారావు మాట్లాడుతూ.. సౌర విద్యుత్ వినియోగం వల్ల విద్యుత్ ఖర్చులు తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడుతుందని ఆయన అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి సూర్యగర్ ముఫ్తీబిజిలి యోజన్ మరియు కుసుం పథకాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ప్రచార రథాన్ని వీధి వీధి తిరిగించారు. సోలార్ ఏర్పాటు చేసుకునే వారికి ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, బ్యాంకుల ద్వారా లభించే రుణ సదుపాయాల గురించి వివరించారు. అదే విధంగా మీటర్లు లేకుండా విద్యుత్ వినియోగిస్తున్న వినియోగదారులు పిఎం జుగా స్కీం ద్వారా మీటర్లు పొందవచ్చునని సూచించారు. ప్రమాదాల నివారణ, భద్రత ప్రమాణాలపై ప్రజలు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. వాజేడు వెంకటాపురం మండలాల్లో సూర్యగర్, కుసం సోలార్ రూఫ్ పథకాలపై అవగాహన పెంపొందించేందుకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిబ్బంది, వెంకటాపురం వర్తక వ్యాపారస్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.








## ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు

- **జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ దివాకర టిఎస్**
- **జిల్లా యంత్రాంగం ముందుకు సాగుతుందని అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి అన్నారు**

**డీడీ 9 వార్త ములుగు టౌన్**
ములుగు జిల్లా ఏటూరునాగారం తాడ్వాయి మండల కేంద్రంలలోని రైతు వేదికలో అదనపు కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భాల్లో అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి మాట్లాడుతూ ఇప్పటి వరకు సహకార (81) ఐకెపి (52) గిరిజన కార్పొరేషన్ (0) FPO (7) మొత్తం (140) కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని, అందుకు సంబంధించిన రైతుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేసి ప్రభుత్వం నుండి (డబ్బులు) పేమెంట్ త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ వెంట వెంటనే వారి వారి ఖాతాలలో డబ్బులు జమ కావడం జరుగుతుందన్నారు కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ రైతులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సంబంధిత శాఖల సిబ్బంది సమన్వయంతో కలిసి పని చేస్తాము అన్నారు అదే విధంగా హార్వెస్టర్ యజమానులకు, తసీల్దార్లకు ఆదర్శ రైతులకు, కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తున్న ఏజెన్సీ నిర్వాహకులకు రైతు వేదికలుగా ఉన్న ఏటూరునాగారం, తాడ్వాయి మరియు ములుగు ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సమావేశాల్లో DCSO ఫైజల్ హుస్సేన్,DM కృష్ణవేణి, జిల్లా కేంద్రం నుండి పర్యవేక్షణ ద్వారా సహకార శాఖ DCO, ఐకెపి, FPO,స్థానిక తహసీల్దారులు వ్యవసాయ పౌరసరఫరాల శాఖ అధికారులకు దిశా నిర్దేశం చేస్తూ పర్యవేక్షణ ద్వారా ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి సమస్యలు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకొని ముందుకు సాగుతున్నారు.

## యూజీడీ పనుల్లో భారీ గోల్‌మాల్!!

- **విజిలెన్స్ విచారణకు సీపీఐ నేత సూర్య డిమాండ్**
- **13.70 కోట్ల నిధుల దారిమళ్లింపుపై ఫిర్యాదు**
- **నాసిరకం పనులు.. కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలి**
- **బిల్లులు చెల్లిస్తే ఊరుకోం - ఏసీబీకి వెళ్తామని హెచ్చరిక**

**డీడీ9 వార్త/ రామగుండం ఏప్రిల్ 01:**
రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో ట్రాన్స్‌ఫర్ డ్యూటీ ఫండ్స్ కింద కేటాయించిన రూ. 13.70 కోట్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల్లో భారీ అవినీతి జరిగిందని, దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని సిపిఐ ఫ్లోర్ లీడర్, 41వ డివిజన్ కార్పొరేటర్ మార్కపురి సూర్య డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ జనరల్ కార్యాలయంలో ఆయన ఫిర్యాదు చేస్తూ, అధికారులు, కాంట్రాక్టర్లు సిండికేట్‌గా మారి కేవలం 0.5 నుంచి 1.5 శాతం లెస్ టెండర్లతో పనులు దక్కించుకొని ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టారని ఆరోపించారు. నిబంధనల ప్రకారం కార్మికుల జీతభత్యాలకు వాడాల్సిన నిధులను కమిషన్ల కక్కుర్తితో యూజీడీ పనులకు మళ్లించారని, వర్క్ ఆర్డర్ ప్రకారం




ఆర్‌సీసీ పైపులు వాడాల్సి ఉండగా నాసిరకం మట్టి పైపులతో పనులు చేశారని విమర్శించారు. విచారణ పూర్తయ్యే వరకు కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించవద్దని, ఒకవేళ నిధులు విడుదల చేస్తే న్యాయపరమైన చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, త్వరలోనే ఏసీబీ, గవర్నర్‌కు కూడా ఫిర్యాదు చేస్తామని స్పష్టం చేశారు. నాణ్యత లేని పనులు చేపట్టిన కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవినీతికి సహకరించిన ఇంజనీరింగ్ అధికారులపై శాఖాపరమైన విచారణ జరపాలని ఈ సందర్భంగా సూర్య విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణ ఆయిల్‌పామ్ రైతుకు ధర హాసం

- **రికార్డు స్థాయికి ఆయిల్ ఫామ్ గెలల ధర..**
- **తెలంగాణ ఆయిల్ ఫామ్ చరిత్రలో 23,000 వేలు మార్కు దాటడం ఇదేతొలిసారి..**
- **వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు గారికి క్షీరాభిషేకం చేసి తమ సంతోషాలు పంచుకున్న ఆయిల్ ఫామ్ రైతులు...**





**అశ్వరావుపేట ఏప్రియల్01 (డిడి 9 వార్త)**
రాష్ట్రంలోని ఆయిల్‌పామ్ సాగుదారుల ఇంట కాసుల పంట పండుతోంది. మార్కెట్ పరిస్థితులు, అంతర్జాతీయ ముడి పామాయిల్ ధరలను బేరీజు వేస్తూ తెలంగాణ ఆయిల్ ఫెడ్ తీసుకున్న తాజా నిర్ణయంతో గెలల ధర మునుపెన్నడూ లేని విధంగా రికార్డు స్థాయికి చేరుకుంది. ఫిబ్రవరి నెలలో టన్ను ధర రూ. 21,546 ఉండగా, మార్చి నెలలో ఏకంగా రూ. 1,459 పెంచుతూ రూ. 23,005గా ఆయిల్ ఫెడ్ ఖరారు చేసింది. సంస్థ చరిత్రలో టన్ను ధర 23 వేల మార్కును దాటడం ఇదే తొలిసారి కావడంతో సాగుదారుల్లో నూతనోత్సాహం కనిపిస్తోంది. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ, ప్రభుత్వ మార్గదర్శకత్వంలో ఆయిల్ ఫెడ్ ఈ మేర నిర్ణయం తీసుకుంది. రైతులకు గరిష్ఠ లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా మంత్రి తుమ్మల నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ, ఆయిల్ ఫెడ్ ద్వారా మెరుగైన ధర లభించేలా చర్యలు చేపట్టారు. అంతర్జాతీయ మార్కెట్ హెచ్చుతగ్గుల ప్రభావం సాగుదారులపై పడకుండా సంస్థ తీసుకున్న ఈ నిర్ణయం క్షేత్రస్థాయిలో సత్ఫలితాలను ఇస్తోంది. రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగును భారీగా విస్తరించి, రైతులను ఆర్థికంగా ఉన్నత స్థానంలో నిలపాలన్న మంత్రి సంకల్పం ఈ ధరల పెరుగుదలతో మరోసారి స్పష్టమైంది. ఆయిల్ ఫెడ్ ప్రకటించిన ఈ భారీ ఊరటపై రాష్ట్రవ్యాప్తంగా రైతాంగం హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తోంది. ముఖ్యంగా పాత ఖమ్మం, నల్గొండ వంటి జిల్లాల్లో సాగుదారులు వీధుల్లోకి వచ్చి సంబరాలు చేసుకున్నారు. పంటకు గిట్టుబాటు ధర దక్కేలా చొరవ చూపిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు రైతులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నారు. పలుచోట్ల రైతులు మంత్రి చిత్రపటాలకు క్షీరాభిషేకాలు చేసి తమ సంతోషాన్ని చాటుకున్నారు. తాము కోరకముందే రికార్డు స్థాయిలో ధర పెరిగేలా కృషి చేసి తమ కుటుంబాల్లో వెలుగులు నింపిన మంత్రికి ఎప్పటికీ రుణపడి ఉంటామని వారు భావోద్వేగంతో చెబుతున్నారు. ఈ ధరల పెంపుతో రానున్న రోజుల్లో మరింత మంది రైతులు ఆయిల్‌పామ్ సాగు వైపు మళ్లుతారని నిపుణులు అంచనా వేస్తున్నారు..





# మీ పిల్లలకు కూడా ఇలానే భోజనం పెడతారా?

- **పాఠశాలలో జిల్లా కలెక్టర్ అంకిత్ ఆగ్రహం**
- **దమ్మపేట తాసిల్దార్ కార్యాలయం తనిఖీ..**
- **పలు గిరిజన సంక్షేమ పాఠశాలలో అకస్మిక తనిఖీలు చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్...**

**అశ్వరావుపేట:ఏప్రియల్ 01 (డిడి 9 వార్త)**

దమ్మపేట మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం విస్తృత పర్యటన నిర్వహిస్తూ తహసీల్దార్ కార్యాలయం, పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న సేవలు, విద్యార్థుల కు అందుతున్న సదుపాయాలు, ముఖ్యంగా మధ్యాహ్న భోజన నాణ్యతపై సమగ్రంగా ఆరా తీశారు.

మొదటగా దమ్మపేట తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్, కార్యాలయంలోని అన్ని విభాగాలను తనిఖీ చేసి, దరఖాస్తుల పరిష్కార విధానంపై అధికారులను ప్రశ్నించారు. వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడి, కుల ధృవీకరణ, ఆదాయ, నివాస ధృవీకరణ, రేషన్ కార్డుల వంటి దరఖాస్తుల పురోగతిని తెలుసుకున్నారు. దరఖాస్తులను నిర్ణీత గడువులోనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. “మీ సేవ” ద్వారా చెల్లించవలసిన రుసుముల వివరాలను కార్యాలయంలో స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. భూ సమస్యలు, సర్టిఫికెట్లజారీ వంటి అంశాలు మండల స్థాయిలోనే పరిష్కారం కావాల్సి ఉండగా, ప్రజలు ప్రజావాణి కార్యక్రమానికి ఎందుకు దూర ప్రాంతాల నుంచి రావాల్సి వస్తోందని తహసీల్దార్‌ను ప్రశ్నించారు. సమస్యలను స్థానికంగానే త్వరిత గతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రికార్డు రూమ్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో సమావేశమై, విద్యుత్, మిషన్ భగీరథ, ఇరిగేషన్, వ్యవసాయం, పోలీస్ శాఖల పనితీరును సమీక్షించారు. గ్రామసభల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లు చేయాలని, వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అనంతరం దమ్మపేట తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలను పరిశీలించిన కలెక్టర్,ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న భోజనాన్ని నేరుగా పరిశీలించారు. మెనూ ప్రకారం ఆ రోజు చికెన్ బగారా రైస్ అందించాల్సి ఉండగా, అది అందుబాటులో లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, మెనూ పాటించకపోవడంపై సంబంధిత సిబ్బందిని ప్రశ్నించారు. విద్యార్థులకు అందించవలసిన ఆహారాన్ని ఎందుకు ప్రదర్శించడం లేదని వెంటనే ప్రదర్శించాలని ఆదేశించారు. విద్యార్థులకు వడ్డించడానికి సిద్ధంగా ఉన్న ఆహారాన్ని స్వయంగా రుచి చూసిన కలెక్టర్, ఆహార నాణ్యత పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. “మీ పిల్లలకు కూడా ఇలానే భోజనం పెడతారా?” అని ప్రశ్నిస్తూ వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మిల్మేకర్ కూర సరిగా నువ్వు ఉడక పోవడం , రుచి, నాణ్యత లోపించడం పట్ల అసహనం వ్యక్తం చేస్తూ, విద్యార్థులకు పోషక విలువలు కలిగిన నాణ్యమైన ఆహారం అందించాలని, భవిష్యత్తులో నిర్లక్ష్యం పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకునే ప్రదేశంలో కుళాయిలకు ట్యాప్‌లు లేకపోవడంతో నీరు వృథాగా పోతున్న పరిస్థితిని గమనించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం మందలపల్లి క్రాస్ రోడ్డు వద్ద గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను పరిశీలించిన కలెక్టర్, అక్కడ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతున్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడి భోజన నాణ్యత, సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. స్టోర్ రూమ్‌ను పరిశీలించి కూరగాయలు, ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. వంటశాలలో గ్యాస్ సిలిండర్ల నిల్వలు, భద్రతా చర్యలపై ఆరా తీసి, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ రామ్ నరేష్, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎంఈఓ జగదీష్, ఉపాధ్యాయురాలు స్టెల్లా, వార్డెన్ దుర్గ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారికి 8 రోజు వసంతోత్సవం

**ఏప్రిల్ డిడి 9 వార్త**
**దుమ్ముగూడెం**

ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో సీతారామచంద్ర స్వామి వారికి నవానిక ధ్వజరోహణ తిరు కళ్యాణ మహోత్సవంలో భాగంగా 8వ రోజు వసంతోత్సవం హోవనం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సాయంత్రం వేళ తిరువీధి సేవ కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించడం జరిగింది. ఆలయ ఇంచార్జ్ బండారు వాసు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు అర్చకులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.




# మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ ప్రారంభం

**గోవిందరావుపేట, ఏప్రిల్ 1 ( డి డి 9 వార్త ):**

వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఏప్రిల్ ఒకటి బుధవారం నుంచి ఒకేసారి పంపిణీ చేయడం ప్రారంభించారు. చౌకధరల దుకాణాల ద్వారా ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన బియ్యాన్ని కలిపి లబ్ధిదారులకు అందజేస్తున్నారు. ప్రతి వ్యక్తికి నెలకు 6 కిలోల చొప్పున మూడు నెలలకు 18 కిలోల బియ్యం ఇవ్వనున్నారు. కుటుంబ సభ్యుల సంఖ్యను బట్టి మొత్తం బియ్యం పరిమాణం నిర్ణయించబడుతోంది. వేసవిలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా ప్రజలు రేషన్ దుకాణాల వద్ద ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ విధానం అమలు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే ఒకేసారి రేషన్ ఇవ్వడం వల్ల ప్రజలకు సమయం,కూడా ఆదా అవుతుందని పేర్కొన్నారు.

# ఆఖరి మజిలీలో అన్ని అవస్థలే

- **అరకొర వసతులతో ప్రజల ఇబ్బందులు**
- **వెంటనే చర్యలు తీసుకోవాలని - బిఆర్ఎస్ డిమాండ్**

**రాజేంద్రనగర్ ఏప్రిల్ 01 డిడి 9 వార్త**

ఆఖరి మజిలీలో అన్ని అవస్థలే ఉన్నాయని మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలం చెందుతున్నారని మణికొండ బిఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. “ప్రజలతో – ప్రజల కొరకు” కార్యక్రమంలో భాగంగా బుధవారం మర్రిచెట్టు సమీపంలోని శ్మశానవాటిక పరిసర ప్రాంతాల్లో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు.ఈ సందర్భంగా స్థానికులు తమ సమస్యలను నాయకులకు వివరించారు. గతంలో మణికొండ జాగీర్‌లో సుమారు మూడు వేల జనాభా ఉన్న సమయంలో ఏర్పాటు చేసిన శ్మశానవాటికను ఇప్పటికీ అదే స్థాయిలో వినియోగిస్తున్నట్లు తెలిపారు.అప్పట్లో ఏర్పాటు చేసిన ఒకే ఒక వైకుంఠ యాత్ర వాహనం ,అలాగే రెండు దహనకాండ చితిలే ప్రస్తుతం కూడా ఉపయోగంలో ఉన్నాయని పేర్కొన్నారు.

ఇప్పటికే మణికొండ మున్సిపల్ పరిధిలో జనాభా మూడు లక్షలకు చేరుకున్నప్పటికీ, శ్మశానవాటిలో వసతులు మాత్రం విస్తరించకపోవడం తీవ్ర సమస్యగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అవసరమైన సదుపాయాలు లేకపోవడంతో దహన సంస్కారాల కోసం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.ఇటీవల ప్రాంతం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకి మారడంతో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కూడా ఇక్కడికి వచ్చే వారి సంఖ్య పెరుగుతోందని,ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని శ్మశానవాటికలో ఆధునిక వసతులు,అదనపు దహనచితిలు,వైకుంఠ యాత్ర వాహనాలు ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సీతారం ధూళిపాళ,కుంభగల్ల ధనరాజ్,గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాద్ రెడ్డి,అందె లక్ష్మణ్ రావు,సంగం శ్రీకాంత్, యాలల కిరణ్,విజయలక్ష్మి, మొహమ్మద్ ఆరిఫ్, సుమనళిని,రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.






# లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి: సిఐటియు

**జనగామ , ఏప్రిల్ 1 (డిడి 9వార్త )బ్యూరో**

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి, పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని సిఐటియు మండల కన్వీనర్ పొదల నాగరాజు డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్త కోడ్‌లతో ఉద్యోగ భద్రత దెబ్బతింటుందని, కార్మిక హక్కులు తగ్గిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు.

ఎనిమిది గంటల పని దినం, నెలకు రూ.26,000 కనిష్ట వేతనం, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు వెంకన్న, రమేష్,రాజు, మల్లేష్, ఉప్పలయ్య, రాములు ఆంజనేయులు పాల్గొన్నారు.



## విద్యార్థుల ఆరోగ్యం కోసం వాటర్ ప్యూరిఫైయర్ విరాళం

- **పాల్గొన్న గోపాగోని కౌన్సిలర్ సుగుణకర్**

**జనగామ ఏప్రిల్ 01(డిడి9) వార్త**

స్థానిక గణేష్ వాడలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం రిటైర్డ్ హెడ్మాస్టర్ యాదగిరి ధర్మపత్ని సౌడా మారుతమ్మ పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్‌ను విరాళంగా అందజేశారు. బుధవారం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి 18వ వార్డు కౌన్సిలర్ గోపాగోని సుగుణకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ, పదవీ విరమణ పొందిన తర్వాత కూడా పాఠశాల విద్యార్థుల ఆరోగ్యం మరియు అవసరాల పట్ల మారుతమ్మ చూపిన ఉదారత ఎందరికో స్ఫూర్తిదాయకమని అన్నారు. అనంతరం విద్యార్థులకు ఆయన సొంత ఖర్చులతో బహుమతులను పంపిణీ చేశారు.విద్యార్థుల అభివృద్ధికి మరియు పాఠశాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న కౌన్సిలర్ గోపాగోని సుగుణకర్ ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం శాలువాతో ఘనంగా సన్మానించారు.విద్యార్థులలో చదువు పట్ల ఆసక్తిని పెంచేందుకు కౌన్సిలర్ చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వార్డు ప్రముఖులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా నేడు నిర్వహించనున్న గ్రామసభలు..

- **ముఖ్య అతిథిగా పాల్గొననున్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.**
- **గ్రామపంచాయితీ లోని ప్రజలందరూ హాజరై సభను విజయవంతం చేయాలని పిలుపు.**

**మణుగూరు.ఏప్రిల్ 1 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు.

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు నుండి గ్రామసభలను నిర్వహించడం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల అమలుతో పాటుగా, స్థానికంగా ఉన్న సమస్యలపై ఈ సభల్లో సమగ్రంగా చర్చించడం జరుగుతుంది. అందులో భాగంగా ఈరోజు (గురువారం) ఉదయం 9 గంటలకు సమితి సింగారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామసభ నిర్వహించబడుతుందని, ఈ గ్రామసభకు పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరవుతారని సమితిసింగారం గ్రామపంచాయతీ సర్పంచ్, మరియు ఉప సర్పంచులు తెలియచేశారు. కావునా ప్రజలందరూ ఈ గ్రామసభలో పాల్గొని తమ తమ సమస్యలను తెలియచేయాలని, మరియు అర్హులైన వారు ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని ఇట్టి అవకాశాన్ని గ్రామపంచాయతీ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, వార్డు సభ్యులు ఊకె కృష్ణవేణి, మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పీరినాకి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో
# మంగపేట మండల నూతన కమిటీ ఏర్పాటు

**మంగపేట ఏప్రిల్01డీడీ 9 వార్త**

ములుగు జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ ఆధ్వర్యంలో మంగపేట మండలానికి నూతన కమిటీని ఘనంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ పదవులను క్రింది విధంగా నిర్ణయించారు.

కమిటీ అధ్యక్షులుగా సంపత్ ని, ఉపాధ్యక్షులుగా కృపనిధి ని, ట్రెజరర్‌గా శ్రీనివాస్ ని, జనరల్ సెక్రటరీగా నాలి దాస్ ని, జాయింట్ సెక్రటరీగా జాన్ ని నియమించారు. అలాగే ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా లాజర్ , జోసఫ్ ని ఎంపిక చేశారు.

ఈ నూతన కమిటీ నియామక కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు రెవ. క్రీస్తుదాస్ అయ్య నిర్వహించారు. ఆయన నూతన కమిటీ సభ్యుల కోసం ప్రత్యేక ప్రార్థనలు చేసి, నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి మంగపేట మండలానికి చెందిన పాస్టర్స్ అందరూ పెద్ద సంఖ్యలో హాజరై, నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో సంఘ సేవా కార్యక్రమాలు మరింత బలపడతాయని ఆశాభావం వ్యక్తమైంది.



## అశ్వారావుపేట అమ్మ సేవా సదన్
# వృద్ధాశ్రమంలో ఓ వృద్ధురాలి దీనగాధ...

- **సంక్రాంతి పండక్కు పాతచీర ముఖాన కొట్టిన ప్రబుద్ధుడు..**
- **చిట్టెమ్మ దీనగాథ చూస్తుంటే కళ్ళు చమ్మరిల్లాయి...**
- **నవ మాసాలు మోసి పెంచిన తల్లిని ఆశ్రమంలో వదిలేసిన కిరాతక కుటుంబ సభ్యులు....**

**అశ్వారావుపేట:ఏప్రియల్01 (డిడి 9వార్త)**

నా వాళ్లు వస్తారని దీనంగా ఎదురుచూస్తున్నాను. నన్ను వదిలేసి వెళ్లిపోయారు. నేను ఎలా బతికాను మీ అందరికీ తెలియనిది కాదుగా నాన్న ఈ దశలో ఉన్న నన్ను వృద్ధాశ్రమంలో వదిలేస్తే నా బ్రతుకు ఏం కావాలి మా వాళ్లకు ఫోన్ చేద్దామంటే నా దగ్గర ఫోను లేదు నెంబర్ లేదు. ఇది న్యాయమేనా? సంక్రాంతి పండగ వెళ్లిన తర్వాత ఆశ్రమం రోడ్డు అవతల నిలబడి ఓ పాత చీరను నా మోహన పడేసేందుకు తీసుకువచ్చారు. ఇది ఏం పద్ధతి అంటూ కవరేజ్ కి వెళ్ళిన సీనియర్ రిపోర్టర్ పాశం రామారావు గారికి, నాకు, లక్కిరెడ్డి కృష్ణారెడ్డి గారికి చెబుతూ చిట్టెమ్మ (91) అనే వృద్ధురాలు కంటతడి పెట్టిన తీరు మనసులను కదిలించి వేసింది. ఇక్కడ ఆశ్రయం పొందుతున్న ఒక్కొక్కరిది ఒక్కొక్క దీనగాదా ఒక్కసారి ఆలోచించండి మనల్ని నవ మాసాలు మోసి కని పెంచిన తల్లిదండ్రులను విస్మరించవద్దు వారు కంటతడి పెడితే మనకి శుభం కలగదు. మీరు వచ్చి తీసుకువెళ్తారని గుమ్మం దగ్గర కూర్చొని ఎన్ని రోజులని ఆ పండు టాకు ఎదురుచూస్తుంది మీరే ఆలోచించండి. విషయం తెలిసిన ప్రతి ఒక్కరికి ఆ అమ్మ హృదయ వేదన చూస్తుంటే కళ్ళు చెమ్మరెలుతున్నాయి, సమాజం ఎట్లా పోతుందో ఈ నవయుగం పోకోడలు ఎలా ఉంటాయో తెలుసుకోవడానికి ఆ అమ్మ చిట్టెమ్మ



నిదర్శనం, సమాజం మేల్కోవాలి ప్రతి ఒక్క పౌరుడికి వారి వారి కట్టుబాట్లు వృద్ధాప్యంలో వారికి చేసే సేవ దైవ సేవగా భావించి సమాజంలో మార్పు రావాలి. ఆ దిశగా ప్రభుత్వాలు ప్రతిష్టమైన చర్యలు తీసుకోవాలని అందరూ కోరుకుంటున్నారు.

## గర్జించిన హిందూ వాహిని!!

- **హిందూ ధర్మ రక్షణే బజరంగ్ దళ్ లక్ష్యం**
- **సంఘటితమైన హిందూ సమాజం**
- **వేలాది మందితో భక్తిశ్రద్ధల మధ్య సాగిన భారీ ర్యాలీ**

**డీడీ9 వార్త/ రామగుండం ఏప్రిల్ 01:**

విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకుని స్థానిక శ్రీ కోదండ రామాలయం నుండి మారుతీ నగర్ హనుమాన్ దేవాలయం వరకు వేలాది మందితో భారీ శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న విభాగ్ కార్యదర్శి అయోధ్య రవీందర్, జిల్లా సంయోజక్ ముష్కే సంపత్ యాదవ్ మాట్లాడుతూ, 1984లో రామ రథ యాత్ర రక్షణ కోసం ఉద్భవించిన బజరంగ్ దళ్, సేవసురక్షసంస్కార్ అనే నినాదంతో హిందూ సమాజ రక్షణే లక్ష్యంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు. లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్ వంటి అరాచకాలను అడ్డుకుంటూ, దేశ వ్యతిరేక శక్తులపై రాజీలేని పోరాటం చేస్తామని, ప్రతి గ్రామం, బస్తీలో బజరంగ్ దళ్ కమిటీలను బలోపేతం చేయాలని వారు పిలుపునిచ్చారు. కులమతాలకు అతీతంగా హిందూ సమాజాన్ని సంఘటితం చేసేందుకు కార్యకర్తలు అహర్నిశలు కృషి చేస్తున్నారని, మత మార్పిడులను అరికట్టడమే తమ ప్రధాన ధ్యేయమని తెలిపారు. ప్రధాన చౌరస్తా, శివాజీ నగర్, లక్ష్మీ నగర్ మీదుగా సాగిన ఈ యాత్రలో వివిధ రాజకీయ పార్టీల కార్పొరేటర్లు, నాయకులు, మహిళామూర్తులు, ధార్మిక సంస్థల ప్రతినిధులు, వేలాది మంది హిందూ యువకులు ఉత్సాహంగా పాల్గొని హనుమాన్ జయంతి వేడుకలను దిగ్విజయం చేశారు.





## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నందినీల కుమారుని రిసెప్షన్ వేడుకకు ఆహ్వానం

- **ఈ పిలుపు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపు**
- **ఆహ్వాన పత్రికల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు**
- **ఈనెల 5న ఖమ్మం గ్రీన్ హిల్స్ లో సూర్య విక్రమాదిత్య సాక్షిలా వివాహ రిసెప్షన్ వేడుక**

**బోనకల్,ఏప్రిల్ 01,(డీడీ9 వార్త):**

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి గౌ.శ్రీ మల్లు భట్టి విక్రమార్కనందిని విక్రమార్కగార్ల పెద్ద కుమారుడు సూర్య విక్రమాదిత్యసాక్షిలా రీసెప్షన్ వేడుక ఈనెల 5న ఖమ్మం వేదికగా గ్రీన్ హిల్స్ (వైయస్ఆర్ కాలనీ రోడ్డు)జరగనున్న వివాహ రిసెప్షన్ వేడుకకు కుటుంబ సమేతంగా రావాలని ఆహ్వానించారు,ఈ పిలుపు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కది అని ఇంటింటికి ఆహ్వాన పత్రికలు మధిర నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు పెద్దబీరవల్లి గ్రామ ప్రజలకు అందించారు.అనంతరం గ్రామ కాంగ్రెస్ నాయకులు, మహిళలతో కలిసి ప్రతీ గడప గడపకు వెళ్లి ప్రత్యేకంగా బొట్టు పెట్టీ ఆహ్వానించారు,

ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మారుపల్లి ప్రేమ్ కుమార్,మండల కాంగ్రెస్ పార్టీ మీడియా ఇన్చార్జి డేగల వేలాద్రి,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉసికల సురేష్,గొడుగు క్రిష్ణ,ఉసికల దాసు,ఆళ్ల మురళీ,పంది అచ్చయ్య, యండ్రాతి నరసింహారావు,పంది నరసింహారావు,

చిన్నబోయిన అప్పారావు,

పంది లక్ష్మణ్,వేల్పుల వెంకట్రావు తదితరులు ఉన్నారు.








# శాస్త్రిపురంలో హైడ్రా కూల్చివేతలు

- **రూ.100 కోట్ల క్రీడామైదానం చుట్టూ ఫెన్సింగ్ హైడ్రా బోర్డు ఏర్పాటు**
- **కబ్జాలు అడ్డుకుంటే భయభ్రాంతులకు గురిచేసింద్రు**
- **హైడ్రాతో స్థానిక నివాసుల ఆవేదన**

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 01 డిడి 9 వార్త**

హైడ్రా అధికారులు అక్రమాల పై ఎన్ని చర్యలు తీసుకుంటున్నా అక్రమార్కులు ఎక్కడో ఒక చోట తమ పని యధేచ్ఛగా కానిచేస్తున్నారు.తప్పుడు దస్త్రాలను సృష్టించి దర్జాగా ప్రభుత్వ భూములు, ప్రజావసరాల కోసం వదిలిన పార్కు స్థలాలను కొల్లగొడుతున్నారు. రాజకీయ నేతల అండదండలతో అధికారులను తమ చేతుల్లో పెట్టుకుని కబ్జాలకు తెరలిపింద్రు.గత కొన్నేళ్లుగా కబ్జా దారుల బాగోతాలను ప్రశ్నించిన వారిని తీవ్ర భయ భ్రాంతులకు గురిచేసిన **సంఘటనలు లేకపోలేదు.**

తాజాగా రాజేంద్రనగర్ జోనల్ అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని మైలార్దేవుపల్లి శాస్త్రిపురంలో హైడ్రా బుధవారం భారీ ఆపరేషన్ నిర్వహించింది. క్రీడామైదానంగా కేటాయించిన 6500 గజాల స్థలాన్ని ఆక్రమణల నుంచి విముక్తి చేసి,సుమారు రూ.100 కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తిని కాపాడింది.ఈ ప్రాంతంలో హెచ్ఎండీఏ అనుమతి పొందిన లేఔట్‌లో స్పష్టంగా క్రీడామైదానంగా గుర్తించిన భూమిపై అక్రమంగా నిర్మాణాలు కొనసాగుతున్నట్లు గుర్తించిన హైడ్రా అధికారులు,కఠిన చర్యలు చేపట్టారు.మొత్తం 188 ఎకరాల లేఔట్‌లో క్రీడాస్థలం కోసం కేటాయించిన ఈ ప్రదేశంలో అనుమతులు లేకుండా నిర్మాణాలు జరుగుతున్నాయి. ఆపరేషన్‌లో భాగంగా జీ ప్లస్ 3 అంతస్తుల నిర్మాణ దశలో ఉన్న ఐదు భవనాలను, అలాగే రెండు గదుల నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది.ఇప్పటికే నివాసం ఉంటున్న రెండు భవనాలను మాత్రం తాత్కాలికంగా మినహాయించారు. స్థానికంగా కొంతమంది కబ్జాదారులు గత మూడు సంవత్సరాలుగా నోటరీ ఆధారంగా ఈ స్థలాన్ని ప్లాట్లుగా విక్రయిస్తూ, అనధికారిక నిర్మాణాలు చేపడుతున్నట్లు వెల్లడైంది. ఈ అంశంపై ముందుగానే జిహెచ్ఎంసి నోటీసులు జారీ చేయడంతో పాటు 2024లో కూల్చివేతకు సంబంధించిన ఆదేశాలు కూడా ఇచ్చినప్పటికీ,అవి పట్టించుకోకుండా నిర్మాణాలు కొనసాగించినట్లు అధికారులు తెలిపారు.స్థానికుల ఫిర్యాదుతో హైడ్రా, జిహెచ్ఎంసి,రెవెన్యూ శాఖల సంయుక్త బృందం క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, భూమి క్రీడాస్థలంగా కేటాయించబడినదని నిర్ధారించింది.అనంతరం ఆక్రమణలను తొలగిస్తూ క్రీడామైదానాన్ని తిరిగి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చింది.క్రీడామైదానం తిరిగి అందుబాటులోకి రావడంతో శాస్త్రిపురం కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.ఆక్రమణలను అడ్డుకునే ప్రయత్నంలో బెదిరింపులకు గురయ్యామని,హైడ్రా చర్యలతో చివరకు న్యాయం జరిగిందని తెలిపారు.ఎన్నో ఏళ్లుగా సాగిన పోరాటానికి ఫలితం దక్కిందని సంతోషం వ్యక్తం చేశారు.

**ప్లాట్లుగా చేసి నోటరీలపై విక్రయాలు**

పార్కు స్థలాన్ని ఆక్రమించి

గత మూడేళ్లుగా నోటరీలపై విక్రయాలు దర్జాగా జరుపుతూ లక్షల రూపాయలు సొమ్ముచేసుకున్నారు. ఇంత తతంగం జరుగుతున్నా ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు పటిష్ట చర్యలు తీసుకోకుండా మిన్నకుండిపోయారని స్థానికంగా ఆరోపణలు ఉన్నాయి.ఒక హోదాలో ఉండి కూడా కోట్ల రూపాయల స్థలం తన్నుకుపోతుంటే తమకెందుకేలే అన్నచందాగా అధికారుల తీరు ఉందని అక్కడి ప్రజలు విస్మయం వ్యక్తం చేశారు.

**మూడేళ్లుగా నిర్మాణాలు - ప్రేక్షకపాత్రలో అధికార ఘనం**

పార్కు స్థలం కబ్జాకు గురైందని స్థానిక వాసులు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా మీనమేషాలు లెక్కించారని, ఆగ్రహం వ్యక్తం చేశారు.నామమాత్రపు నోటీసులు జారీచేసి పకడ్బందీ చర్యలు తీసుకోకుండా మూడేళ్లుగా నిర్మాణాలు జరుగుతున్నా ప్రేక్షకపాత్రలో ఉండిపోయారే తప్ప చట్ట పరమైన చర్యలు మాత్రం తీసుకోలేదు.ప్రభుత్వ ఆస్తులకు రక్షణగా ఉండాల్సిన వారే ఆమ్యామ్యాలకు లొంగిపోయి కోట్ల రూపాయల స్థలాన్ని పెద్ద గద్దలకు దారాదత్తం చేశారని బహిరంగంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**అనధికారిక నిర్మాణాలపై చర్యలు శూన్యం**

పేదోడు చిన్న గూడు కట్టుకుంటేనే ఆగమేఘాల మీద మంది మార్బలంతో ఘటన స్థలానికి చేరుకొని సవాలక్ష కారణాలు చూపి వాటిని నేలమట్టం చేసేదాకా నిద్రపోని అధికార యంత్రాంగం కళ్లకు ఇంత పెద్ద అనధికార నిర్మాణాలు కనిపించలేదా.? ఎందుకు చర్యలు తీసుకోలేక పోయిందో బహిర్గతం చేయాలని అక్కడి నివాసితులు డిమాండ్ చేస్తున్నారు.

**నోటీసులు జారీ - నోట్లతో సరి**

రాజేంద్రనగర్ జోనల్ పరిధిలో ఎక్కడైనా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని అధికారుల దృష్టికి వచ్చిందే తడవు వాటికి ఆగమేఘాల మీద నోటీసులు తయారు చేసి చట్ట ప్రకారం జారీ చేసి భయ భ్రాంతులకు గురిచేసి కొంతమేర డబ్బులు డిమాండ్ చేసి అందిన కాడికి దండుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారని బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి. నోటీసులు జారీ చేయాలి అందిన కాడికి దండుకోవాలి తప్ప అధికారులు చర్యలు మాత్రం తీసుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**జాడలేని ఎస్టిఎఫ్**

ఏదైనా అక్రమ నిర్మాణం పై ఫిర్యాదులు అందితే అంత ఎస్టిఎఫ్ వింగ్ చూసుకుంటుంది తమకు ఎలాంటి సంబంధం లేదని బుకాయింపు చేసే టౌన్ ప్లానింగ్ అధికారులు, గత కొన్ని రోజుల క్రితం అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని పలు కాలనీల్లో అక్రమ నిర్మాణాలను టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేతలు చేపట్టారు.అంత ఎస్టిఎఫ్ వింగుపై తోసేస్తూ ఆ వింగును అంత బదలాం చేస్తున్నారని కూడా జోనల్ పరిధిలో విమర్శలు లేకపోలేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు విజిలెన్స్ అధికారులు రాజేంద్రనగర్ జోనల్ పరిధిలో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలపై అలాగే టౌన్ ప్లానింగ్ సెక్షన్ అధికారులపై ఓ లుక్కేసి వారి అక్రమ భాగోతాలు అన్ని బయటకు తీసి అక్రమాలకు పాల్పడిన అధికారులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజల నుండి భారీగా డిమాండ్లు వినిపిస్తున్నాయి.

## నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా సిఐటియు బ్లాక్ డే నిరసనలు

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 01 డిడి 9 వార్త**

కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ల అమలును నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కాటేదాన్ చౌరస్తాలో బుధవారం బ్లాక్ డే నిరసనలు నిర్వహించారు.ప్లకార్డులు ప్రదర్శిస్తూ కార్మికులు రాస్తారోకో చేపట్టి కేంద్ర ప్రభుత్వ విధానాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రంగారెడ్డి సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు, మైలార్దేవపల్లి డివిజన్ కన్వీనర్ పి.సికే భాస్కర్ మాట్లాడుతూ..కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సవరణ బిల్లు- 2022ను కూడా వెనక్కి తీసుకోవాలని కోరారు. కేరళ ప్రభుత్వం ఇప్పటికే అసెంబ్లీలో తీర్మానం చేసి ఈ లేబర్ కోడ్ల అమలు విషయంలో తన వైఖరిని స్పష్టం చేసిన విషయాన్ని గుర్తుచేస్తూ,తెలంగాణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా అసెంబ్లీలో తీర్మానం చేసి కార్మికుల పక్షాన స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ నాలుగు లేబర్ కోడ్లు కార్మిక వర్గానికి నష్టకరమని,వాటిని వెంటనే రద్దు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టడానికి కార్మిక వర్గం సిద్ధంగా ఉందని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో కాటేదాన్ ఇండస్ట్రీ ఏరియా వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు కిషోర్ కుమార్, శశికాంత్,దత్తు,ప్రవీణ్,సచిన్, మల్లేష్,లక్ష్మణ్, భాస్కర్, సయ్యద్ మజీద్,అలీ పాల్గొన్నారు.



## ఎల్లమ్మ చెరువు బఫర్ జోన్ లో నిర్మాణం

- **కళ్ళప్పగించి చూస్తున్న అధికార యంత్రాంగం**
- **తక్షణమే క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు**



**రాజేంద్రనగర్ ఏప్రిల్ 01 డిడి 9 వార్త**

నార్సింగి సర్కిల్ మణికొండ డివిజన్ ల్యాంకో హిల్స్ సమీపంలో ఉన్న చారిత్రాత్మక ఎల్లమ్మ చెరువు కబ్జారాయుల కబంధ హస్తాల్లో చిక్కుకొని కుచించుకుపోతుంది. సర్వే నంబర్ 215లో మొత్తం 22.26 ఎకరాల చెరువు ఉండేదని ఇప్పుడు కొందరు అధికారుల దనదాహానికి 2.26 ఎకరాలు కబ్జాలకు గురైందని అక్కడి ప్రజలు ఆరోపిస్తున్నారు. ఓ పక్క హైడ్రా చర్యలు చేపడుతున్నా అవేమి పట్టించుకోకుండా దర్జాగా బఫర్ జోన్ ప్రాంతంలో నిర్మాణాలు సాగిస్తున్నారు. ఆ మాకెవరు అడ్డు మమ్ములను ఆపేదేవరనే ధీమాలో సదరు వ్యక్తులు ఉన్నారని తెలుస్తుంది.ఈ నిర్మాణానికి ఎన్ఓసీ సైతం జారీ చేశారని వినికిడి. బఫర్ జోన్ లో అనుమతులు ఎలా ఇచ్చారు.? ఇరిగేషన్ శాఖ ఎన్ఓసి ఎలా మంజూరు చేశారనేది స్థానికంగా చర్చనియంశంగా మారింది. గతంలో మణికొండ మున్సిపల్ నుండి అనుమతులు ఇచ్చిన వారిపై అలాగే ఇరిగేషన్ శాఖ నుండి ఎన్ఓసి ఇచ్చిన వారిపై రెవెన్యూ అధికారులపై కూడా క్షేత్రస్థాయిలో విచారణ జరిపి ఈ అక్రమ నిర్మాణం పై తక్షణమే చర్యలు తీసుకోవాలని హైడ్రా అధికారులను స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**ఎల్లమ్మ చెరువును అభివృద్ధి చేయాలి**

చుట్టుపక్కల భవనాల నుండి అలాగే వరద కాలువ నుండి ఎల్లమ్మ చెరువులోకి మురుగునీరు వచ్చి చేరడంతో ఆ ప్రాంతం మొత్తం దుర్గంధ భరితంగా తయారై అటుపక్క నుండి వెళ్లాలంటే అక్కడ నివసిస్తున్న ప్రజలకు ముక్కుపూటలాదిరేలా దుర్వాసన వెదజల్లుతూ తీవ్ర అనారోగ్యాల బారిన పడి ఆసుపత్రుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని అక్కడి ప్రజలు అంటున్నారు.హైడ్రాధికారులు ఈ చెరువు సుందరీకరణ పై దృష్టి కేంద్రీకరించి తక్షణమే అభివృద్ధి పనులను చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అక్కడి ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

**బఫర్ జోన్లో నిర్మాణాలు ఉపేక్షించేది లేదు**

బఫర్ జోన్లో నిర్మాణాలు జరుగుతున్నాయని తమ దృష్టికి వచ్చింది.క్షేత్రస్థాయిలో పరిశీలించి బఫర్ జోన్ లో నిర్మాణాలు చేపడుతున్న వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకొని నిర్మాణాలు నిలుపుదల చేస్తామని ఇరిగేషన్ శాఖ ఏఈఈ సరస్వతి స్పష్టం చేశారు.



# రఘునాథపల్లి అంగడి వేలం రికార్డు

**జనగామ ఏప్రిల్ 1(డిడి 9వార్త ) బ్యూరో**

జనగామ జిల్లా రఘునాథపల్లి మండల కేంద్రంలో గురువారం నిర్వహించే అంగడి వేలం ఈసారి రికార్డు సృష్టించింది. బుధవారం జరిగిన ఓపెన్ టెండర్‌లో పరకాలకు చెందిన తొలిచూరి నరసింహారావు రూ.50.51 లక్షలకు టెండర్ దక్కించుకున్నారు.

వేలంలో 36 మంది వ్యాపారులు పాల్గొనగా, సిండికేట్ ప్రయత్నాలను స్థానిక యువత తిప్పికొట్టడంతో హోరాహోరీ పోటీ నెలకొంది. దీంతో వేలం ధర గణనీయంగా పెరిగి పంచాయతీకి భారీ ఆదాయం సమకూరింది.

వేలం ప్రక్రియను పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తులో ప్రశాంతంగా పూర్తి చేశారు.



# గంజాయి సరఫరా కేసులో ఇద్దరు అరెస్ట్

**జనగామ, ఏప్రిల్ 1 (డిడి 9 వార్త) బ్యూరో:**

ఒడిశా నుంచి హైదరాబాద్‌కు అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను జనగామ పోలీసులు బుధవారం అరెస్ట్ చేశారు. నిందితులు భగవాలే రాజ్‌కుమార్, కోట నిఖిల్‌గా గుర్తించారు. జనగామ బస్‌స్టాండ్ వద్ద విధుల్లో ఉన్న ఎస్ఐ రతీష్‌తో పాటు కానిస్టేబుళ్లు రాజ్‌కుమార్, రమేష్, సాగర్ అనుమానాస్పదంగా సంచరిస్తున్న వీరిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా, వారి వద్ద సుమారు 5 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.

ఈ మేరకు నిందితులపై కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఇంట్లోకి వంతెన

- **పడకేసిన పారిశుధ్యం**

**కన్నాయిగూడెం మార్చి 27 (డిడి9 వార్త)**

మండల కేంద్రంలో గల గూరేవుల గ్రామంలో సైడ్ కాలువ నామా మాత్రమే నిర్మించి సీసీ కాలువ నిర్మించకపోవడంతో గ్రామస్తులకు మురుగునీటితో దుర్వాసన వస్తుంది. ఇది ఇలా ఉండగా ఎస్సి కలని లోని గృహనీలు బయట నుంచి ఇంట్లోకి వెళ్ళడానికి వంతెన లాగా ఏర్పాటు చేసుకొని వెళ్లాల్సి వస్తుంది. సైడ్ కాలువ తీసి సంవత్సరాలు గడుస్తున్న సీసీ కాలువ కావాలి అని గ్రామపంచాయతీ కార్యాలయానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఈ పక్క కన్నెత్తి చూడరు. కొత్త పాలవర్గం సర్పంచ్ ఉపసర్పంచ్ వర్డ్ సభ్యులు ఉన్న లేనట్టే అవుతుంది. ఏ వార్డు లో సమస్యలు ఆ వార్డు సభ్యుడు చొరవ తీసుకొని సమస్య పరిష్కారం చెయ్యాలి. సీసీ కాలువ నిర్మించి కాలనీ వాసుల సమస్యలు తీర్చాలని గ్రామ ప్రజలు మహిళలు డిమాండ్ చేస్తున్నారు







# కసాయిల కోరల్లో మూగజీవాలు

- **వందల సంఖ్యలో మూగజీవాలు.. రాష్ట్రాలు దాటించేస్తున్న కసాయి వ్యాపారులు**
- **ఇండ్లలో ఉండాల్సిన గోవులు.. రాత్రి అయితే వాహనాల్లో ఎక్కించి తరలింపులు**
- **కన్నతల్లి లాంటి కామధేనువును సైతం.. కళ్ళు మూసుకుపోయి కడతేరుస్తున్న వైనం**
- **కళేబరాలను పీక్కు తింటుంటే రాబందులు.. మూగజీవాల ఊపిరి తీస్తున్నారు నరరూప రాక్షసులు**
- **కబేలాలపై నిర్మిస్తున్నారు పునాదులు... అక్రమార్కుల అకృత్యాలకు లేకుండా పోయాయి అవధులు**
- **జంతువు వధ చేస్తున్న జాలి లేని కసాయిలు.. ఆర్జిస్తున్నారు కోట్ల రూపాయలు**
- **నోట్ల కట్టలు జూపి అరాచకాలు చేస్తుంటే కేడీలు.. మామూళ్ల మత్తులో అధికారులు వదిలేస్తున్నారు వాహనాలు**
- **సీసీ కెమెరాల కళ్ళుగప్పడం అసాధ్యం.. గోవులను తరలించడానికి మాత్రమే ఎలా సాధ్యం..?**
- **అర్ధరాత్రి అక్రమ పశు రవాణా... అధికారులకు తెలియకుండా జరిగేనా..?**
- **వాహనాలలో కుక్కి గోవులను చేస్తుంటే జీవహింస.. మనకెందుకులే అనుకుంటున్నారు మనుషులంతా**

**చర్ల, ఏప్రిల్ 1 (డిడి 9 వార్త)**

నాగరికత తెలియని యుగంలో జంతువులను వేటాడి చంపి ఆకలిని తీర్చుకునే అనాగరికులు ఆదిమానవులు.. ప్రస్తుతం నాగరికత ఎంతగానో అభివృద్ధి చెందిన ఈ కాలంలో కేవలం కరెన్సీ నోటు కోసం పెంపుడు జంతువులను సైతం వధిస్తున్నారీ నాగరిక మానవ మేధా(అ)వులు. ఇటీవల కాలంలో చర్ల మండల కేంద్రంగా జరుగుతున్న అకృత్యాలకు, అరాచకాలకు అడ్డే లేకుండా పోయింది. అక్రమ వ్యాపారాలతో ఏజెన్సీ ప్రాంతాన్ని కమిషన్ల ప్రాంతంగా మార్చేస్తున్నారు కొందరు కసాయిలు. ధనం పై ఉన్న అత్యాశతో మానవత్వం మరిచి ప్రవర్తిస్తున్నారు కొంతమంది మానవ మృగాలు. దక్షిణ అయోధ్యగా పిలుచుకునే భద్రాచలం పవిత్ర పుణ్యక్షేత్రం ఉన్న ఈ పవిత్ర ప్రదేశంలో గోవులను దేవతలుగా ఆరాధించే దేశంలో ఇలాంటి అమానవీయ, అసాంఘీక కార్యకలాపాలు నిర్వహిస్తూ హిందువుల మనోభావాలు దెబ్బతీస్తు 'పైసా'చికానందం పొందుతున్నారు కొందరు నరరూప రాక్షసులు. చర్ల మండలం కేంద్రంగా సాగుతున్న అక్రమ పశు రవాణా దినదిన ప్రవర్ధమానంగా పెరిగిపోతుంది. గతంలో ఇద్దరు, ముగ్గురు అక్రమ పశు రవాణా చేసే వ్యాపారులుండే స్థితి నుండి ప్రస్తుతం 20 మంది వ్యాపారులుండే స్థితికి చేరడం గమనార్హం. అక్రమార్కులు రాష్ట్ర సరిహద్దులు దాటి అడ్డదారుల్లో అడవి మార్గంలో మారుమూల గ్రామాల్లో నివసించే అమాయకపు ఆదివాసీలకు అధిక డబ్బు ఆశ చూపి పశువులను విక్రయించి వాటిని అడవి దారిలోనో లేక పరిస్థితులు అనుకూలిస్తే నేరుగా వాహనాల్లో రోడ్డు మార్గం గుండానే తరలిస్తుండడం ఈ విషయంపై సమాచారం అందినా అధికారులు తనిఖీలు నిర్వహించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. చర్ల మండలం గోదావరి పరివాహక ప్రాంతం కావడంతో ఇసుక లారీలు రాత్రింబవళ్లు సంచరిస్తుండడం మామూలే అయితే దీనిని అదునుగా తీసుకొని కొంతమంది పశు వ్యాపారులు ఇసుక లారీల మాటున వందల సంఖ్యలో పశువులను అక్రమంగా తరలిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జనసంచారం తక్కువగా ఉన్న ప్రాంతాలకు తరలించి, రహస్య ప్రదేశాలలో వాటిని దాచి అర్ధరాత్రి దాటిన తర్వాత పశువులను వాహనాల్లోకి ఎక్కించి పది పశువులు మాత్రమే పట్టే వాహనంలో దానికి రెట్టింపు పశువులను కుక్కి అవి ప్రాణవాయువు కూడా తీసుకోలేని స్థితిలో వాటిని బంధించి అవి అపమారక స్థితిలోకి వెళ్లి వాటి ప్రాణాలు సైతం గాలిలో కలిసిపోతున్న కనికరం చూపని కసాయిలని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సాంకేతికతలో దూసుకుపోతున్న ఈ తరుణంలో రాత్రి వేళల్లో రాజమార్గంలో దర్జాగా భారీ వాహనాలలో మూగజీవాలను నిత్యం కబేళాలకు తరలిస్తుంటే ప్రధాన రహదారుల్లో, ప్రధాన కూడళ్లలో అమర్చిన సీసీ కెమెరాలు ఉండగా వాటి కళ్ళుగప్పి వాహనాలు దాటించడం ఎలా సాధ్యమని ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో రహస్య స్థావరాలను ఏర్పరచుకొని చీకటి దందా నిర్వహిస్తూ అక్రమార్కులు కోట్లు సంపాదిస్తున్నారని దుయ్యబట్టారు. పోలీస్ శాఖ అధికారులు తనిఖీలు చేపడుతున్న క్రమంలో పశువులను రోడ్డు మార్గం గుండా కాకుండా సమీపంలోని గోదావరి నది ఒడ్డుకు చేర్చి వాటిని నీటి మార్గం గుండా అవతలి ఒడ్డుకు దాటించి వాటిని వాహనాల్లో హైదరాబాద్ లాంటి మహా నగరాలకు తరలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అర్ధరాత్రి వేళలో పశువులను రవాణా చేయడానికి ప్రత్యేకంగా మండల కేంద్రంలోని ముగ్గురు నుండి నలుగురు యువకులకు రోజుకు ఒక్కొక్కరికి సుమారు 1800 రూపాయలు ఇస్తుండడం కొసమెరుపు. ఈ మేరకు పశువులను అక్రమ రవాణా చేయడానికి కాదేదీ అనర్హం అనే విధంగా 4 చక్రాల వాహనం నుండి 14 చక్రాల వాహనాల వరకు ఉపయోగిస్తూ మూగజీవాలను కభేళాలకు తరలిస్తున్నారీ మానవత్వం లేని మానవ మృగాలని ఎద్దేవా చేశారు. రెండు రోజుల క్రితం సుమారు 1200 పశువులను ఒకే చోట నిర్మానుష అటవీ ప్రాంతంలో బంధించి రాత్రి అయితే వాటినన్నింటిని కబేలాలకు తరలించడానికి ప్రణాళిక వేసుకున్న క్రమంలో కసాయి వ్యాపారులకు చేదు అనుభవం ఎదురైంది. పశువులను దాచి రవాణాకు సిద్ధంగా ఉంచిన రహస్య స్థావరాలను కొంతమంది గో ప్రేమికులు సోషల్ మీడియాలోని గ్రూపులో అందించిన సమాచారంతో వెంటనే టీవీ ఛానల్స్, వార్తపత్రికల ద్వారా వార్తాహరులు సమాచారాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న పశు వ్యాపారులు తోకముడిచి పశువులను అడవి మార్గంలో సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్ గడ్ లోని బీజాపూర్‌కి తరలించాలని సమాచారం. ఈ నేపథ్యంలో పశు అక్రమ రవాణా పై స్పందించిన జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు అక్రమార్కుల ఆట కట్టించడానికి ప్రత్యేక పోలీస్ బృందాలను రంగంలో దింపినట్లు సమాచారం. ఏదేమైనప్పటికీ గోవులను దేవతలుగా భావించి పూజించే మన దేశంలో ఇకపై ఇలాంటి అకృత్యాలు, అరాచకాలు జరగకుండా చూడాలని తక్షణమే కసాయిలను కఠినంగా శిక్షించాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# సింగరేణి ఆర్జీ-1 ఏరియాలో ధనలక్ష్మి దేవి పూజ నిర్వహణ

- **2026-27 ఆర్థిక సంవత్సరానికి శ్రీకారం చుట్టిన ఫైనాన్స్ విభాగం**

**డీడీ9 వార్త/ రామగుండం ఏప్రిల్ 01:**

సింగరేణి సంస్థ ఆర్జీ1 ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో 202627 ఆర్థిక సంవత్సరాన్ని పురస్కరించుకొని ఫైనాన్స్ మరియు అకౌంట్స్ విభాగం ఆధ్వర్యంలో డిజిఎం ఫైనాన్స్ ధనలక్ష్మి బాయి అధ్యక్షతన ధనలక్ష్మి దేవి పూజను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్జీ1 ఏరియా జీఎం డి. లలిత్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ... 2025 26 ఆర్థిక సంవత్సరం ముగిసిన తర్వాత నూతన ఆర్థిక సంవత్సరం 202627 ఏప్రిల్ నెలలో ప్రారంభమై మార్చి నెలతో ముగుస్తుందని తెలిపారు. ప్రతి ఆర్థిక సంవత్సరపు తొలి రోజున ఈ విధంగా ధనలక్ష్మి దేవి పూజ నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని చెప్పారు. లక్ష్మీ దేవి కృపాకటాక్షాలతో సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత పెంపొందించి లాభాల బాటలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఫైనాన్స్ మరియు అకౌంట్స్ విభాగం అధికారులు, ఉద్యోగులు ఈ పూజలో పాల్గొని లక్ష్మీ దేవి ఆశీస్సులు తీసుకుంటే ఈ ఆర్థిక సంవత్సరమంతా శుభఫలితాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్జీ రీజియన్ క్వాలిటీ జీఎం సుజోయ్ మజుందర్, ఎస్.ఓ టు జీఎం చంద్రశేఖర్, ఏరియా ఇంజనీర్ రాంమోహన రావు, ఏజీఎం నాగేశ్వరరావు, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, అకౌంట్స్ అధికారులు క్రాంతి కుమార్, సౌమ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే లక్ష్మీరాజు, హనుమంతరావు, శ్రావణ్ కుమార్ తదితరులు హాజరయ్యారు.